

9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఈనెల 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జూలై 16వ తేదీన ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 6గంటలకు ప్రారంభమయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5గంటలపాటు కొనసాగనుంది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12గంటల నుండి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. తిరుమంజనం కారణంగా మంగళవారం నిర్వహించే అష్టదళపాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

బాధ్యతలు స్వీకరించిన
కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్



ప్రజాశక్తి- తిరుపతిటౌన్, తిరుపతి సిటి : తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో గతంలో కలెక్టర్లు అనేక సమస్యలను పరిష్కరించి ఉంటారని, తిరుపతి నూతన జిల్లా ఏడు నియోజకవర్గాలతో పారిశ్రామిక గ్రామీణ పట్టణ వాతావరణం కలిగిన జిల్లా అన్నారు. తిరుపతి జిల్లాలో సంక్షేమం, అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యతనిస్తూ జిల్లాను అందరి సహకారంతో సమన్వయంతో ప్రగతిపథంలో నడిపిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందేలా సమర్థవంతంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. తిరుమల ఏడుకొండల స్వామి వారు కొలువై ఉన్న తిరుపతి జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అమలు చేసి, పరిశ్రమలు నెలకొల్పడానికి, పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువగా అవకాశాలు ఉన్న జిల్లాగా పారిశ్రామిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. మన తిరుపతి జిల్లాలో ఒకటో తారీకుననే 98 శాతం పైగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు వారి ముంగిటకు సచివాలయ సిబ్బంది ప్రణాళికా బద్ధంగా పనిచేసి చక్కగా అందచేశారని తెలిపారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయని, జిల్లాలో డెంగీ జ్వరాల నివారణ చర్యలపై దృష్టి పెడతామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని, అధికారులు జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చేయాలని, ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అన్ని విధాలా కృషిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఆర్డీఓలు కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

నీట్ రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి
విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నీటి పరీక్ష రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలనీ, దోషులకు శిక్షపడేలా పార్లమెంటులో నినదించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపరిష్కారం, నీట్ పరీక్ష రద్దుపై ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యూ సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదమైంది. ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి కోగిల మునిచందు, పీడిఎస్ యు రాష్ట్ర నాయకుడు జాకీర్ సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలలో ఒక్కొక్క విద్యార్థి నుండి రూ.30లక్షలు వసూలు చేసి పేపర్ లీకేజ్ చేశామని బహిరంగంగా చెప్తున్న నిందితులపై చర్యలు తీసుకోకుండా కేంద్రం ఎందుకు మేనమేషాలు లెక్కిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. దీనిపై పార్లమెంటులో విపక్షాలు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నా, ఏపీ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఉండడం బాధాకరమన్నారు.


పుత్తూరులో..

సత్యవేడు: మండల కేంద్రంలో దేశవ్యాప్త విద్యార్థి సంస్థల బంద్‌లో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు టి.మురళి, ఏఎస్ఎఫ్ఐ నాయకులు నాగార్జున ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థి సంఘాలు నాయకులు మాట్లాడుతూ ఇటీవల నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని, పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్‌స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. అసమర్థత ఎన్‌టిఏను రద్దు చేయాలని, ఈ వైఫల్యాలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.


చంద్రగిరిలో..


శ్రీకాళహస్తిలో..


గూడూరులో..

గూడూరు టౌన్: నీట్ పరీక్షలు జరిగిన అవినీతిపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పట్టణంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు శశి, విద్యార్థులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద విద్యార్థులతో నిరసన తెలిపారు. ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఏ.నవీన్‌కుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బి.మహేష్ మాట్లాడుతూ నీట్ పరీక్షరాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని డిమాండ్ చేశారు. నాయకులు దినేష్, విక్రమ్, దిలీప్, ఉదయ్, కరుణాకరన్, అభి, వర్మ, అభిషేక్ సాయి కుమార్, సంతోష్, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం (చంద్రగిరి): విద్యారంగ సమస్యలు పరిష్కరించి నీట్, నెట్ పరీక్షల లీకులకు కారకులైన ఎన్‌టిఏ సంస్థను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాలు చంద్రగిరిలో గురువారం భారత్‌బంద్ నేపథ్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ సహాయ కార్యదర్శి తేజ, నాయకులు శ్రీనివాస్ సుభాన్, హర్షద్, విద్యార్థులు పాల్గొన్నారు.


సత్యవేడులో..

నూతన చట్టాలపై అవగాహన



ప్రజాశక్తి- తిరుపతి సిటీ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన నూతన చట్టాలపై సిసిటిఎన్ఎస్ కంప్యూటర్ ఆపరేటర్లకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై నూతన చట్టాలను ఉపయోగించి ఆన్లైన్లో ఎఫ్ఐఆర్ నమోదు ఛార్జ్‌సీటు నమోదు గురించి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వివరించారు. స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ కాన్ఫరెన్స్ హాల్లో జూమ్ వీడియో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నూతన చట్టాల వలన ఏమైనా సమస్యలున్నాయా అని జిల్లా ఎస్పీ ఆరా తీశారు. ప్రతిఒక్కరూ కొత్తచట్టాల మేరకే కేసులను నమోదు చేయాలని, ఈ ఫైలింగ్ చేయాలని ఆదేశించారు. బాధితుడు, ఫిర్యాదుదారుడు, నిందితుడు, సాక్షులు మొబైల్ నెంబర్ పూర్తి చిరునామా ఈమెయిల్ అడ్రసులను తప్పనిసరిగా, సంబంధిత కేసు రికార్డులలో నమోదు చేయాలన్నారు. ఫలితంగా భవిష్యత్తులో వారిని సులభంగా సంప్రదించవచ్చని అన్నారు. అదనపు ఎస్పి వెంకట్రావు, ఎస్బి డిఎస్పి వెంకటాద్రి, జిల్లాలోని సిసిటిఎన్ఎస్ పోలీస్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రిమిసెస్- 2 హాస్టల్స్ వసతి గృహంలో విద్యార్థినులు బుధవారం సాయంత్రం పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ హాస్టల్లో పలు రకాల సమస్యలతో దాదాపుగా రెండు సంవత్సరాలుగా ఇబ్బందికరమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయని వాపోయారు. హాస్టల్‌లో కనీస వసతులు కూడా సరిగా లేవని, శానిటేషన్, క్లీనింగ్ అసలు సరిగా పట్టించుకోవడం లేదని, హాస్టల్ వార్డెన్సు కనీసం వారానికి ఒకసారి కాదు.. కదా.. మూడు నెలలకు ఒకసారి కూడా హాస్టల్లో పర్యవేక్షించడానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ పనిచేస్తున్న సిబ్బంది వసతులు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా గమనించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే హాస్టల్ సమస్యల పరిష్కరించేంత వరకు ధర్నా నిర్వహించుకోవాలని బుధవారం సాయంత్రం 8గంటల నుంచి రాత్రి 11.45 గంటల వరకు కూడా ధర్నా నిర్వహిస్తూనే ఉన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో వర్షం పడుతున్న విద్యార్థినులు ధర్నా నిర్వహిస్తున్నారు. వీరికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, ఏబీవీపీ, అఖిల విద్యార్థి సంఘాల నాయకులు తమ మద్దతును తెలిపారు. ఎస్‌వియు ఇన్చార్జి రిజిస్ట్రర్ బి.చంద్రయ్య విద్యార్థుల సమస్యలు రెండురోజుల్లో పరిష్కరిస్తామని చెప్పడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

తిరుపతిలో పిఎన్‌జి కార్యకలాపాలు ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి సిటి: స్వచ్ఛమైన, సమర్ధవంతమైన వంటగ్యాస్‌ని అందించే సౌలభ్యాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్న దేశంలోని ప్రముఖ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏజిపి ప్రథమ్, తిరుచానూరులోని వైష్ణవి నగర్‌లో ఉన్న ఎడిఫై స్కూల్ కిచెన్‌కి తమతొలి వాణిజ్య పిఎన్‌జి కనెక్షన్ ద్వారా గ్యాస్ సరఫరాని ప్రారంభించింది. ఈకార్యక్రమంలో ఎడిఫై స్కూల్ చైర్మన్ ప్రణీత్‌తో పాటు ఏజిఅండ్‌పి ప్రథమ్ సంస్థకు చెందిన సీనియర్ మేనేజ్‌మెంట్ హాజరయ్యారు. ఆసంస్థ రీజినల్ హెడ్ గౌతమ్ ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంకు అనుగుణంగా ఏజిఅండ్‌పి ప్రథమ్ సంస్థ ప్రయత్నం చేస్తోందని, స్వచ్ఛమైన వంట గ్యాస్‌ని నిరంతర సరఫరా చేయడానికి, ఏజిఅండ్‌పి ప్రథమ్ సంస్థ తిరుత్తణి నుండి తిరుపతికి ట్రంక్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. పిఎన్‌జి కనెక్షన్‌ని పొందేందుకు ఆసక్తి ఉన్న కస్టమర్‌లు ఏజిఅండ్‌పి ప్రథమ్ సంస్థ కస్టమర్ కేర్ నంబర్‌ను 1800 2022 999 సంప్రదించాలని కోరారు.

అల్లూరికి ఘన నివాళి


మహిళా యూనివర్శిటీలో..

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి శివజ్యోతినగర్‌లోని అంధుల పాఠశాలలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం తరపున సంఘం అధ్యక్షులు డాక్టర్ బలరామరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణవర్మ, క్షత్రియ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు రుద్దరాజు శ్రీదేవి, వసంతమ్మ అల్లూరు సీతారామరాజు చిత్రపటానికి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అందరికీ కేక్ కట్‌చేసి పండ్లు స్వీట్లు పంచిపెట్టారు.

క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ బ్లాక్‌లో ఉదయం స్వాతంత్ర సమరయోధులు కీర్తిశేషులు అల్లూరి సీతారామరాజు 127వ జయంతినీ జరుపుకున్నారు. మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని పాల్గొని అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పుష్పాలు సమర్పించి వందనం చేశారు. డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.గీతావాణి, ఎక్స్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఇతర విభాగాల డీన్లు, విభాగాధిపతులు , టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.


తిరుపతిలో..

తిరుపతి సిటీ: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడని, ఆయన ఆంధ్రుడు అయినందుకు మనమందరం ఎంతో గర్వపడాలని ఎస్వీ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకులు రమేష్ బాబు ఉద్ఘాటించారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమం టీటీడీ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఎస్ఐ సత్యనారాయణ, ఎస్వీడబ్ల్యు డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు అధ్యాపకులు కృష్ణవేణి పాల్గొన్నారు.


గూడూరులో..

గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని మండల విద్యవనరుల కేంద్రంలో అల్లూరి సీతరామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.


తిరుపతి టాస్క్‌ఫోర్స్‌లో..

కార్యక్రమంలో ఎంఈవో కాంచన, ఎండిఓ రాజశేఖర్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు అల్లూరిని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. సమరతా సేవాఫౌండేషన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, మురళి, శివకుమార్, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను పట్టణంలోని స్థానిక సాయిబాబా ఆర్చి వద్ద అల్లూరు సీతారామరాజు విగ్రహానికి డాక్టర్ రవిరాజు, ఎం.సురేష్ రాజు, కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళు లర్పించారు. రామచంద్ర రాజు, శివకుమార్ రాజు, హరిరాజు, దొరస్వామి రాజు, రామ్మోహన్ వర్మ, రమేష్ రాజు, లక్ష్మణ్ రాజు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో

తిరుపతి (మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణానిరోధక టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ అన్యాయం, దోపిడీలపై అల్లూరి సీతారామరాజు పోరాటం చేశారని అన్నారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో టాస్క్‌ఫోర్సు పోలీసులు పని చేయాలని, అడవుల్లోకి చొరబడుతున్న ఎర్రచందనం స్మగ్లర్లను నిరోధించాలన్నారు. డీఎస్పీ చెంచుబాబు, ఆర్ఐ సురేష్ కుమార్‌రెడ్డి, సీఐలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొని అల్లూరికి నివాళులర్పించారు.

అల్లూరి విగ్రహం ప్రతిష్టించాలని కమిషనర్‌కి విజ్ఞప్తి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని తిరుపతి నగరంలో ప్రతిష్టించాలని కోరుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె.బాబు, నరసింహాచారి, కార్పొరేటర్లు ఆర్‌సి.మునికృష్ణ, కోటూరి ఆంజినేయులు, అనిల్ కుమార్, వరికుంట్ల నారాయణ కమిషనర్ అదితిసింగ్‌కి వినతిపత్రంను అందించారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌ని కలిసి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఇంత వరకు ప్రతిష్టించకపోవడం విచారకరమని, ఇప్పటికైన అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని, చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.



పుత్తూరులో..

పెద్దిరెడ్డి ఇంటిని ముట్టడించిన జనసేన నాయకులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిని జనసేన నాయకులు గురువారం ముట్టడించారు. పెద్దిరెడ్డి ఇంటిని ముట్టడిస్తామని జనసేన నాయకులు ప్రకటించడంతో పోలీసులు పెద్దఎత్తున అక్కడికి చేరుకొని బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్దిరెడ్డి ఇంటికి వెళ్లే అన్నీ మార్గాలలో భారీకేట్లను ఏర్పాటు చేశారు. అయినా జనసేన నియోజవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు పెద్దఎత్తున మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు జనసేన నాయకులు మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. జనసేన నాయకులు అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిరణ్ రాయల్ రెండు వార్డులకు అనుసంధానమైన కార్పొరేషన్ రోడ్డును పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమించుకున్నారని, వెంటనే ఆ రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధికారులు అక్కడికి చేరుకొని 24 గంటల్లో రోడ్డును ప్రజలకు అందుబాటులో తీసుకొని వస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఏపిసిపిడిసిఎల్ నూతన చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గా చక్రధర బాబును నియమించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రెడ్డయ్య రాజుకు డాక్టరేట్



ప్రజాశక్తి- తిరుపతి సిటి: తిరుపతికి చెందిన విద్యావేత్త, సుండుపల్లి వశిష్ట, చైతన్య పాఠశాలల అధినేత డాక్టర్ కొండూరు రెడ్డయ్య రాజుకు యూఎస్ఏకు చెందిన ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టర్ రేట్‌ను అందజేశారు. గత 36 సంవత్సరాలుగా విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ఈ డాక్టరేట్‌ను అందజేశారు. ఇటీవల కర్ణాటకలోని మైసూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ రేట్‌తో పాటు ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో మెమోరియల్ ఎక్సలెంట్ అవాచ్మెంట్ అవార్డును కూడా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రెడ్డయ్య రాజు మాట్లాడుతూ విద్యారంగంలో గత 36 సంవత్సరాలగా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నానని అన్నారు. విద్యాసేవ, పేద విద్యార్థులకు పోటీ పరీక్షలలో ఉచితశిక్షణ, అనాధ శరణాలయంలో విద్యసేవ, పేద విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్‌లో ఉచిత శిక్షణ, ఆధ్యాత్మిక ప్రవచనాలు, పలు సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నానన్నారు. నా సేవలను గుర్తించి ఇలాంటి అవార్డులు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఇలాంటి అవార్డులు నాలో సేవా దృక్పథాన్ని మరింత పెంచాయన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి కళా ఫౌండేషన్ చైర్మన్ మధుసూదన్, పలువురు ఆయనని అభినందించారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి..
గ్రామసభలో సిపిఎం నిరసన



ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు జరగాల్సిన సభ 11గంటలకు గంట ఆలస్యంగా జరిగింది. తాగునీరు పది రోజులకోసారి వదులుతున్నారని పాంచాలినగర్, వినాయకనగర్ మహిళలు సర్పంచ్, పంచాయతీ ఈవోను ప్రశ్నించారు. సిపిఎం ఎంపీటీసీ సభ్యురాలు ఎన్.రాజేశ్వరి, నాయకులు వెంకటరమణ, సెల్వరాజ్, కుప్పస్వామి, మండల కార్యదర్శి హరినాథ్ గ్రామసభలో నిరసన తెలిపారు. రేణిగుంటకు శాశ్వత తాగునీటి పరిష్కారం చేయాలని, దోమల నివారణ మందు పిచికారి చేయాలని, బీసీ హాస్టల్‌కు వెళ్లే దారి పొడుగునా వీధి లైట్లు, రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ నగేష్ ఈవో స్పందిస్తూ.. మూడు రోజులకోసారి నీళ్లు వదిలే విధంగా చర్యలు చేపడతామని లేనిపక్షంలో నీటి సమస్య ఉన్న వీధులకు ట్యాంకర్లు ద్వారా నీళ్లు పంపిణీ చేస్తామన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్యను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రేణిగుంటకు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, వార్డుమెంబర్లు రాజేష్, మహబూబ్ బాషా, రమణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: కెవిబి పురం మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు టీడీపీ నాయకుల చేతుల మీదుగా విద్యా సామగ్రిని పం పిణీ చేశారు. గురువారం ఎంఈవో లక్ష్మీపతి, టీడీ పీ నాయకులు రామాంజనేయులు, గోపినాథ్ రెడ్డి సమక్షంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంఈవో-2 రవికుమార్, హెచ్ఎం సుకన్య, నాయకులు మణి, సురేష్, బాలాజీ పాల్గొన్నారు.

పాఠశాల స్థలం కాపాడాలని వినతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నెలవాయి జెడ్పీ ఉన్నత పాఠశాల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జాకు పాల్పడ్డాడని ఆ గ్రామస్తులు మండల డిప్యూటీ తహశీల్దార్‌కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఆ స్థల రికార్డులు పరిశీలించి తిరిగి పాఠశాల స్థలాన్ని కాపాడాలని కోరారు. వెనువెంటనే తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

కిడ్నీ బాధితుడికి ఎమ్మెల్యే చేయూత

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని 14వ వార్డు, నలజాలమ్మ వీధి నందు కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆర్థికంగా చేయూత అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం ఇంఛార్జి పరిమళ రాజేష్ మాట్లాడుతూ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన మంజులూరు సుబ్బారావు గత కొన్ని ఏళ్లుగా కిడ్నీ సంబధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్ రూ.పది వేల ఆర్థిక సాయం అందచేశారన్నారు. ప్రభుత్వా పరంగా అందించే పథకాలను బాధితుడికి వర్తింపజేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జ్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: జీవిత బీమా సంస్థ 74వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గూడూరు ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నాగులు తెలిపారు. పట్టణంలోని గూడూరు ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఎల్ఐసి ఉద్యోగులు బ్రెడ్, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ నాగులు మాట్లాడుతూ ఎల్ఐసి ప్రజలకు బీమా సేవలు అందించడంతో పాటు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసేందుకు ఎల్ఐసి ఉద్యోగులు ముందుంటారని తెలిపారు.

నాలుగు మాడ వీధుల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు నిషేధం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణ నాలుగు మాడ వీధుల్లో రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులతో పాటు వ్యాపార ప్రకటనలు నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలు అధిక్రమిస్తే రూ.వెయ్యి జరిమానాతో పాటు సంబంధిత ఫ్లెక్సీలను బ్యానర్లను జప్తు చేస్తామని హెచ్చరించారు.

'అన్న ప్రసాదాల నాణ్యతలో రాజీ పడొద్దు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ముక్కంటి దర్శనార్థం వచ్చే భక్తులకు అందజేసే అన్న ప్రసాదాలు నాణ్యతలో ఎలాంటి రాజ్య పడొద్దని స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ సూచించారు. స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకాన్ని గురువారం ఆమె పరిశీలించారు. అన్న ప్రసాదాల నాణ్యతపై భక్తులను ఆరా తీశారు. ముక్కంటి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి భక్తులు వస్తు ంటారనీ, వారి మనోభావాలు తినకుండా అన్న ప్రసాదాల నాణ్యత పెంచాలని సూచించారు.

ఉర్దూ భాష పై అవగాహన


ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అంజుమాన్ తరిఖి ఉర్దూ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉర్దూ భాష ప్రాముఖ్యతపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక సరోజినీ దేవి రోడ్డులోని ఏటీఎన్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆ శాఖ అధ్యక్షులు షఫి సయ్యద్ మహమ్మద్ ఖాదరి హాజరై మాట్లాడుతూ ఉర్దూ ముస్లింల మాతృభాష అని, దాన్ని గౌరవించి ఉర్దూలోనే విద్యాభ్యాసం చేయాలని కోరారు. ఏడు సంవత్సరాలగా ఉర్దూ భాషను బోధిస్తున్న ఏటీఎన్స్ కాలేజీ యజమాన్యాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్నీర్ అహ్మద్, నిషారహ్మద్, ప్రొఫెసర్ అమినుల్లా, అంజాద్ అలీ బేగ్, హసీనా, మహబూబ్ బాషా, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గోపికి నివాళి

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండలంలోని నెత్త కుప్పం పంచాయతీలో చురుకైన కార్యకర్త శానం పురి గోపి (45)ను కోల్పోవడం చాలా బాధాకర మని మండల పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలా ఒడ్డి అన్నారు. నెత్తకుప్పం దళితవాడకు చెందిన గోపి మృత్యువాత పడిన విషయం తెలుసుకొని నాయులు గిరినాయుడుతో కలిసి గోపి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నీటి కష్టాలు తీర్చండి: తులసీదాస్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 21వ డివిజన్లో స్థానిక ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని, అధికారులు వెంటనే నీటి సమస్య పరిష్కరించాలని కోరుకుంటూ గురువారం నగరపాలక సంస్థ ఉన్నతాధికారికి టిడిపి తిరుపతి పార్లమెంటు బిసి శాలివాహన కమిటీ అధ్యక్షులు ఆముదాన్ని తులసీదాస్ వినతి పత్రాన్ని అందించారు. గత కొన్ని రోజులుగా అధికారుల దృష్టికి సమస్యను తీసుకువచ్చిన పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సకాలంలో ప్రజలకు అత్యంత అవసరమైన నీటి అవసరాన్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిఆర్ లోకేష్, రవికుమార్, రెడ్డప్ప, ఆనంద్ బాబు పాల్గొన్నారు.



వినతి పత్రాన్ని ఇస్తున్న తులసి దాస్

డయేరియా వ్యాప్తిని అరికట్టండి

➤ మృతుల కుటుంబాలను పరామర్శించిన సిపిఎం నాయకులు



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలో డయేరియా చాప కింద నీరులా విజృంభిస్తూ ఇద్దరి ప్రాణాలను బలిగొందని చెన్నూరు సిపిఎం నాయకులు ఆర్.శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ ఇటీవల చెన్నూరు గురుకుల పాఠశాలలో సుమారు 18మంది విద్యార్థులు డయేరియా కారణంగా హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకొని కలెక్టర్, ఇతర అధికారులు హాస్టల్లో పర్యవేక్షించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించారన్నారు. అలాగే చెన్నూరు గ్రామంలో 29న సినిమా హాల్ వీధి, మొదటి హరిజనవాడలో డయేరియా వ్యాధి బారిన పడి ఇద్దరు ప్రాణాలను కోల్పోయారన్నారు. మరి కొంత మంది గూడూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. పురపాలక కమిషనర్‌కి తెలియజేసినప్పటికీ ఫలితం శూన్యం అన్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి డయేరియా వ్యాప్తి చెందినా ప్రదేశాల్లో పరిశీలించి తమ శాఖ ద్వారా చేయవలసిన పనులను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం చెన్నూరు శాఖ కార్యదర్శి గుర్రం రమణయ్య, గంటా వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: పెద్దలకైనా, చిన్న పిల్లలకైనా విరేచనాలు సంభవిస్తే నిర్లక్ష్యం చేయకుండా అందుబాటులో ఉన్న ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. గురువారం ఏకొల్లు విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది కాలనీల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశ కార్యకర్తలు మంజుల, అన్నపూర్ణలు పాల్గొన్నారు.

ప్రతి క్లస్టర్‌లో మహిళ మార్ట్ ఏర్పాటు

➤ ఏరియా కోఆర్డినేటర్ ఆదినారాయణ

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ముఖ్యఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వెలుగు పొదుపు సంఘాల మహిళలకు మహిళా మార్టులు ఏర్పాటు చేస్తున్నట్లు వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఆదినారాయణ వెంకటగిరి మండల సమైక్యాల్లో తెలిపారు. ప్రతినెల సమీక్షా సమావేశంలో భాగంగా బుధవారం వెలుగు సిబ్బంది, వివోఏలతో సమావేశంలో పాల్గొని శ్రీనిధి సిఐఎఫ్, ఉన్నతి రుణాలను సక్రమంగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో సిఐఎఫ్ శ్రీనిధి రుణాలను ఎన్‌పిఎల్‌గా సంఘ సభ్యుల దగ్గర వివరాలు తెలుసుకోవాలని వారి దగ్గర నుంచి రికవరీ చేయాలని వారి కట్టు ఉండి జమ కాకపోతే సంబంధిత సీసీల దగ్గర వసూలు చేయాలని ఆదేశించారు. ఈ పొదుపు సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయ సేద్యం చేయడానికి కూడా ప్రోత్సహిస్తామని, తద్వారా ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు తక్కువ ఖర్చుతో పంటలు పండించుకునే అవకాశం కూడా ఉంటుందన్నారు. మహిళా మార్ట ద్వారా నాణ్యమైన వస్తువులను తక్కువ ధరలకే అందే విధంగా మార్టులు ఉపయోగపడతాయన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏటీఎం జమున రాణి, సీసీలు వెంకటేశ్వర్లు, కుమార్, రత్నయ్య, వెంకటసుబ్బయ్య వివోఏలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆదినారాయణ

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాశక్తి-పిచ్చాటూరు: తిరుపతి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీకి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ సత్యవేడు నియోజకవర్గం తమిళనాడు సరిహద్దులో ఉందని, నియోజకవర్గంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజ లు ప్రశాంతంగా ఉండేలా సహకరించాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. అందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు.

ఇసుక డంపింగ్ యార్డ్ తనిఖీ

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్: వెంకటగిరి మండలంలోని మొగుల గుంట పంచాయతీలో ఉన్న ఇసుక డంపింగ్ యార్డ్‌ను గూడూరు మైనింగ్ అధికారులు ఏడి కుమార్ గురువారం తనిఖీ చేశారు. నిలువ ఉన్న స్టాక్‌ను పరిశీలించి మైనింగ్ సర్వర్ తులసి ఆధ్వర్యంలో కొలతలు చేసుకొని ఎన్ని మెట్రిక్ టన్నులు ఇసుక ఉందో ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ తనిఖీలు అధికారులతో పాటు సివిల్ కానిస్టేబుల్ నాగరాజు, సెబ్ కానిస్టబుల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి: పెంచలయ్య



ప్రజాశక్తి-గూడూరుటౌన్: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కళాశాలలో కేంద్ర ప్రభుత్వం సహాయంతో ఏర్పాటు చేసిన ఆటల్ కమ్యూనిటి ఇన్నోవేషన్ ద్వారా టీకీ బోట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మెన్ వంకీ పెంచలయ్య మాట్లాడుతూ టీకి బోట్ సంస్థ వారు ల్యాబ్ కొరకు రూ.మిలియన్ ఖర్చు చేయడం సంతోషంగా ఉందన్నారు. కళాశాలలో విద్యార్థులకు అడిషనల్ లెర్నింగ్ ఫెసిలిటీ నెలకొల్పడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకొవాలన్నరు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురుగ దాస్, వెంకటరామి రెడ్డి, ఇమ్మానుయేల్, ధనుంజయ, ఏవో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపైనే దృష్టి: ఎమ్మెల్యే నాని



ప్రజాశక్తి-రామచంద్రపురం(తిరుపతి రూరల్): ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరం ప్రజాసేవకులమని, ప్రజల కోసం అందరూ కలిసి కట్టుగా పని చేద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రవర్తించిన తీరును అధికారులు అందరూ మార్చుకోవాలని అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు తగిన గౌరవం ఇవ్వాలని వారిని ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి పూనుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అశ్రద్ధ చూపిన, మండల ప్రజలను ఇబ్బంది పెట్టినా సహించేది లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఎవరి వలన అయినా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొని రావచ్చన్నారు. ఉపాధిహామీ పనులలో పెద్ద సంఖ్యలో అవినీతి జరిగినట్లు ఫిర్యాదులు అందుతున్నాయని అన్ని విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి అధికారులు అందరూ సహకరించాలన్నారు. మండల అభివృద్ధికి కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ కేసులను పరిష్కరించేదెవరు?: జయచంద్ర



మాట్లాడుతున్న విశ్రాంత తహశీల్దార్ జయచంద్ర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రభుత్వ విధుల్లో శాఖపరమైన విచారణ కేసులను ఎప్పటికీ పరిష్కరిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని విశ్రాంత తాహశీల్దార్ జయచంద్ర ప్రశ్నించారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు క్రమశిక్షణ కేసులను ఎదుర్కొంటూ తమకు అందాల్సిన పదవీ విరమణ నగదును, ఇతర బెనిఫిట్లను పొందలేకపోతున్నామని, క్రమశిక్షణ కేసులను ఎప్పటికీ పరిష్కరిస్తారు అంతు పట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓవైపు వృద్ధాప్యం, మరోవైపు కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు చిన్న భిన్నంగా ఉన్నాయని, ఉద్యోగ సంఘాలను ఆశ్రయించినా, విశ్రాంత ఉద్యోగ సంఘాలకు వివరించిన వారు కూడా తమ సమస్య పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాకు సంబంధించిన రెవెన్యూ విభాగంలో అత్యధిక క్రమశిక్షణ కేసులు నమోదయాయన్నారు. ఇలాంటి క్రమశిక్షణ కేసులను ఎదుర్కొంటున్న ఉద్యోగులకు వారి కేసుల వివరాలను డేటాబేస్‌లలో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. క్రమశిక్షణ కేసుల్లో వివరాలను సంబంధిత అధికారులు ఏ మేరకు నమోదు చేశారు అర్థం కావడం లేదని, సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినా కూడా వ్యక్తిగత వివరాలను ఇవ్వమని చెప్పడం ఆవేదన కలిగిస్తోందన్నారు. వయసు మీద పడి, అనారోగ్య పాలవుతున్నా కూడా క్రమశిక్షణ కేసులను పరిష్కరించడంలో సంబంధిత అధికా రులు చూపుతున్న ఉదాసీనత ఆందోళన కలిగిస్తోం దన్నారు. ఒకవేళ తనువు చాలిస్తే తమ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నెత్తకుప్పం గంగ జాతరలో అపశ్రుతి

- విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండలంలోని నెతకుప్పం గ్రామంలో జరిగిన గంగ జాతరలో బుధవారం రాత్రి విద్యుత్ షాక్ గురై ఎస్.గోపి(40) మృతి చెందడంతో విషాదం చోటుచేటుతుంది. స్థానికుల వివరాలు మేరకు.. గ్రామంలో మంగళవారం రాత్రి గంగ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం రాత్రి అమ్మవారికి గంగలో నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేస్తుండగా మోస్తారు వర్షం కురిసింది. దీంతో పక్కనే ఉన్న విద్యుత్ దీపాలంకరణ తీగలు, విద్యుత్ స్తంభం విద్యుత్ షాక్ కావడంతో గోపి అక్కడికక్కడే మృతి చెందారు. మరి కొంతమంది విద్యుత్ షాక్కుకు గురయ్యారు. గోపి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, గోపి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వి మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

ఎర్రచందనం స్వాధీనం



ఎర్రచందనం చూపుతున్న అధికారులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శేషచలం అటవీ పరిధిలో అటవీ శాఖ నిఘా విభాగం అధికారులు వాహనం సహా 125 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా విభాగం డివిజనల్ ఫారెస్ట్ అధికారి శివకుమార్ మాట్లాడుతూ అందిన రహస్య సమాచారంతో గొల్లపల్లి సమీపంలోని మామిడి తోపు వద్ద బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు చేస్తుండగా మహీంద్రా జైలో వాహనం వాహనాల తనిఖీలు చూసి వాహనం ఆపకుండా వెళ్లిపోయారన్నారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ వాహనాన్ని వెంబడించడంతో కొంత దూరం స్మగ్లర్లు ఆ వాహనాన్ని తీసుకెళ్లి విడిచిపెట్టి పారిపోయారన్నారు. మహేంద్ర జైలో వాహనాన్ని పరిశీలించగా అందులో 947 కేజీల 125ఎర్రచందనం దొంగలను గుర్తించామన్నారు. ఈ దాడులలో అటవీశాఖ నిఘా విభాగం ఎఫ్‌బీవో ప్రసాద్ కుమార్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది మునస్వామి, వినీల్ కుమార్, సాయికిరణ్, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.


పుత్తూరులో 45 దుంగలు..

పుత్తూరు టౌన్: రహస్య సమాచారంతో కెవిబి పురం నుంచి పిచ్చాటూరు మార్గంలో తనిఖీలు చేపట్టగా మారపురెడ్డి కండ్రిగ వద్ద అనుమానాస్పదంగా ఉన్న వాహనాన్ని గుర్తించామని అటవీ రేంజ్ అధికారి మాధవి తెలిపారు. ఎర్రచందనం లోడ్ చేస్తుండగా గుర్తించామన్నారు. ముందుగా తమ రాకను గుర్తించిన దుండగులు అటవీ ప్రాంతంలోకి పరారైయ్యారని పేర్కొన్నారు. చాకచక్యంగ ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. సంఘటనా స్థలంలో వాహనంతో సహా 45 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో ఆర్ఎస్ చైతన్య, ఎఫ్ఆర్ఓ సురేష్ కుమార్, నీలకంఠ వాసు సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే ఏడాదికి వంగవీటి రంగా విగ్రహ ఆవిష్కరణ: ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: వంగవీటి మోహన రంగా 77వ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. రాధా రంగా మిత్రమండలి, బలిజసేన ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి ఉత్సవం జరిగింది. గురువారం నగరంలోని అనంతవీధి సర్కిల్‌లో రంగా చిత్రపటానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. వంగవీటి మోహన రంగా పేదల కోసం జీవితాన్ని దారబోశారని ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు. కాపుల ఔన్నత్యాన్ని పెంచిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని చెప్పారు. కాపులే కాకుండా బడుగు, బలహీన వర్గాలతోపాటు దళితల పక్షాన నిలిచి ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడు అన్నారు. కాపు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన వంగవీటి మోహన రంగా విగ్రహం వచ్చే జన్మదినం నాటికి తిరుపతిలో ఆవిష్కరించనున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో కృష్ణప్రసాద్, విజయ్ కుమార్, శ్రీనివాస్, దాము, యాదవకృష్ణ, తులసి, నీలాద్రి, లోకేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: వంగవీటి మోహన్రంగా జయంతి వేడుకలను తిరుపతిలో గురువారం ఘనంగా నిర్వహించారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి వద్ద వినయ్ రాయల్ ఆఫీస్‌లో వంగవీటి మోహన రంగా చిత్రపటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. వినయ్ మాట్లాడుతూ ఎన్ని ఏళ్ళు అయినా వంగవీటి మోహన రంగా చిరస్మరణీయులు అన్నారు. కార్యక్రమంలో చక్రీ రాయల్, ప్రసాద్ రాయల్, పృథ్వీ, పవన్, చరణ్, సుబ్బు, ఖలీం, లక్ష్మణ్, విఘ్నేష్, నితీష్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: ప్రజా నాయకుడు, కాపు నేత వంగవీటి మోహన రంగా 77వ జయంతిని గురువారం స్థానిక కార్గిల్ సెంటర్ వద్ద రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ప్రసాద్, వెంకటేశ్వర్లు, నరసయ్య, సుబ్బారావు, వెంకట ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: సుగుణమ్మ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ అన్నారు. గురువారం నవ భారత సేవా సమాజం ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాస్ జెఎస్ఎస్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ మాట్లాడుతూ నవ భారత్ సేవా సమాజ్ సంస్థ పట్టణ పేదరికానికి కారణం సాధారణ, మధ్యతరగతి కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడి పోవడమే నని గుర్తించి, మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా చేయు ప్రయత్నాలకు అండగా నిలబడి, వారికి మనోధైర్యాన్ని కలిగించి, అవసరమైన నైపుణ్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగా టైలరింగ్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ, ఆర్య వర్క్, తదితర వృత్తి నైపుణ్యాన్ని ఉచితంగా నేర్పించి వారికి స్వయంగా ఎదగడానికి తోడ్పటూ కలిగిస్తున్నదన్నారు. గురువారం చెన్నారెడ్డి కాలనీలో ఉచిత ఎంబ్రాయిడరీ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

నవభారత నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర కీలకం



ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో వివేకానంద రాక్ మెమోరియల్ కన్యాకుమారి కేంద్రం తిరుపతి బ్రాంచ్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతి ఎన్.ఎస్.ఎస్.సెల్, యూనిట్ 2 సంయుక్త ఆధ్వర్యంలో గురువారం "విశ్వగురు భారత నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర" అనే అంశంపై విశ్వవిద్యాలయంలో ప్రముఖ రమారంజన్ ముఖర్జీ సభాభవనంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వివేకానంద రాక్ మెమోరియల్ కన్యాకుమారి కేంద్రం జనరల్ సెక్రటరీ భానుదాస్ దాకరస్ విచ్చేసి అధ్యాపకుల ద్వారానే భారత దేశ నిర్మాణం జరుగుతుందని, తరగతులు గదుల్లోనే దేశ నిర్మాణం జరుగుతుంది అనే అంశంపై మాట్లాడటం జరిగింది. ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద గారి యొక్క ఆశయం యువత దేశ భవిష్యత్తు కొరకు పాటుపడడం, యువతలో దేశభక్తిని పెంపొందించడం, దేశ నిర్మాణంలో వారి యువత పాత్రను ఆయన వివరించారు. యువకులు అందరూ కూడా సమయాన్ని వ్యర్థం చేసుకోకుండా దేశ నిర్మాణం కొరకు, స్వామి వివేకానంద గారు చూపించినటువంటి మార్గాన్ని అనుసరించి సామాజిక బాధ్యత కలిగి ముందుకు వెళ్లాలని బోధించడం జరిగింది. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ డా.ఎ.చందులాల్, కోఆర్డినేటర్ గా ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కనపాల కుమార్, స్వామి వివేకానంద కేంద్ర నగర ప్రముఖులు మోహన్ రెడ్డి, బాబు రాజేంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

ఉద్యోగి ఇంటిలో పట్ట పగలే లూటీ



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఓ ఉద్యోగి ఇంటిలో పట్ట పగలే లూటీ జరిగిన ఘటన గురువారం తిరుచానూరు పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథ నం మేరకు మునేంద్ర అనే ఉద్యోగి తిరుచానూరు కాలువ గట్టు వీధిలో నివాసం ఉంటున్నాడు. గురువారం ఉదయం విధులకు వెళ్లిన కుటుంబ సభ్యులు సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే లోపు, ఇల్లంతా చంద్రవంద్రగా పడి ఉంది. అనుమానం వచ్చిన బాధితుడు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించి, వేలిముద్రలు సేకరించారు. ఈ ఘటనలో 22 సవరణ బంగారు 350 గ్రాముల వెండితో పాటు రూ.రెండు లక్షల 50వేల నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

బైక్‌ని ఢీకొన్న ఆటో

- ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండలంలోని సి.రామాపురం వద్ద గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి రిక్షా కాలనీకి చెందిన అరుణ్ కుమార్, విద్యానగర్ కాలనీకు చెందిన ఎస్.ఉమాలు రామచంద్రపురంలో భవన నిర్మాణ కూలీ పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో తిరుపతికి వెళుతుండగా, తిరుపతి నుంచి ఆటో డ్రైవర్ నితిన్ కుమార్ మద్యం సేవించిన మత్తులో ఆటోను వేగంగా నడుపుతూ స్కూటర్లు ఢీకొట్టాడు. ప్రమాదంలో అరుణ్‌కుమార్ ఉమాలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వారిని ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

భూసార పరీక్షలతో ఎరువుల ఖర్చు ఆదా

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులు వాడితే ఎరువులుపై ఖర్చు బాగా తగ్గించవచ్చునని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. ఏర్పేడు మండలం ఎండి పుత్తూరులో 'ఆత్మ' సహకారంతో భూసార పరీక్షలపై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్షల ద్వారా నేల ఆరోగ్యం, పోషకాల అందుబాటు, లోపాల గురించి రైతులకు తెలుస్తుంది అని తెలిపారు. ఈ ఫలితాలను బట్టి నేల ఆరోగ్యం బాగుకు, లోపాలు సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటే పంటలలో అధిక దిగుబడులు వస్తాయని వివరించారు. గ్రామంలోని చౌడు భూములకు జింకు, నానో డిఏపీ ఎరువులు పంటపై స్ప్రే చేస్తే మంచి ఫలితం ఉంటుందని సూచించారు. వరి సాగులో చేపట్టవలసిన మేలైన సాగు పద్ధతులు, చీడల నివారణ గురించి జిల్లా వనరుల కేంద్రం ఏవో వేణుగోపాలరావు రైతులకు వివరించారు. వరి సాగులో నానో ఎరువుల వాడకం సూక్ష్మ పోషకాల గురించి ఇస్కో క్షేత్ర అధికారి మనిచంద్ర తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షణ్ముఖం మండలంలో వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించి వాటిని రైతుల ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులతో పాటు సర్పంచ్ మోహన ప్రియ, వ్యవసాయ సహాయకరాలు భారతి పాల్గొన్నారు.

